

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి తెలుగు

సంచలన తెలుగు దినపత్రిక


రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 191 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు గురువారం, నవంబరు 12, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



మూడో జేఐఎస్‌సీ సమావేశం..

సింగపూర్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

- అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించి పరస్పర సహకారం..
- భవిష్యత్తు కార్యాచరణపై ఏపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రతినిధి బృందం సమీక్షించాయి
- అమరావతి అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతిపై జేఐఎస్‌సీ చర్చించింది
- స్పైసీ ఫుడ్.. స్వీడీ అఫ్రూవల్స్ మా స్టైల్
- ఆంధ్రాలో 'నాన్ స్పైసీ' అనేది మెనూలో ఉండదని చమత్కరించారు
- ఘాటైన ఆహారం.. వేగంగా అనుమతులు.. ఇదే ఆంధ్రా స్టైల్
- స్పైసీ ఫుడ్.. స్వీడీ అఫ్రూవల్స్... ఇదే ఆంధ్రా విధానం
- విశాఖలో ఈ నెల 12, 13 తేదీల్లో ఈ సమిట్ జరగనుంది : లోకేశ్

తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు..

..2వ పేజీలో




వచ్చే ఏడాది నుంచే 10+2 విధానం అమలు!

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తెలంగాణలో విద్యా రంగంలో కీలక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో 10o2 విద్యా విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.

తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో సమూల సంస్కరణలు చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారం భించింది. ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యా విధానాన్ని ఆధునీకరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.



ఇరిగేషన్ భూముల్లో సౌర విద్యుత్తు ప్లాంట్లు

ఏర్పాటు చేయండి..!!

- సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలపై సీఎం సమీక్షా సమావేశం
- ఎత్తిపోతల ప్రాజెక్టులను జలహారతి కార్పొరేషన్ ద్వారా పర్యవేక్షించాలి
- వాటర్ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొచ్చే అంశంపై అధ్యయనం చేయాలి
- ప్రభుత్వం నిర్దేశించుకొన్న 36 ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


..2వ పేజీలో

కొత్త పార్టీ పేరును ప్రకటించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

పార్టీ పేరును 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్‌పీ)గా

నామకరణం..!!

- విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరు, జెండాను ఆయన ఆవిష్కరించారు
- దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో పార్టీని ఏర్పాటు చేశారు
- జెండాను పైన కాషాయం, కింద తెలుపు రంగులు.. మధ్యలో చక్రంతో రూపొందించారు..
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏ ఒక్క నాయకుడి చేతిలో లేదు.. అంతా ప్రజల చేతిలోనే ఉంది
- ఓటుతో వారి పాత్ర ముగిసిపోదు. తప్పు చేస్తే ఎవరినైనా ప్రశ్నించాలి...
- 'పరివర్తన రాజనీతి పార్టీ'.. ఇంకో నాయకుడిని ఇవ్వడానికి రాలేదు...
- వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలి.. ప్రతి సామాజిక వర్గ నాయకులను ప్రోత్సహిస్తాం



విజయవాడ: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటించారు. పార్టీ పేరును 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్‌పీ)గా వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరు, జెండాను ఆయన ఆవిష్కరించారు. దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో పార్టీని ఏర్పాటు చేశారు. జెండాను పైన కాషాయం, కింద తెలుపు రంగులు.. మధ్యలో చక్రంతో రూపొందించారు. పార్టీ పేరు ప్రకటించిన అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడారు. "ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏ ఒక్క నాయకుడి చేతిలో లేదు.. అంతా ప్రజల చేతిలోనే ఉంది. ఓటుతో వారి పాత్ర ముగిసిపోదు. తప్పు చేస్తే ఎవరినైనా ప్రశ్నించాలి. మంచి పని ఎవరు చేసినా అభినందించాల్సిందే. 'పరివర్తన రాజనీతి పార్టీ'.. ఇంకో నాయకుడిని ఇవ్వడానికి రాలేదు. యువతలో ఉన్న నాయకత్వ లక్షణాలను బయటకు తీసుకొచ్చేందుకు దీన్ని ప్రారంభించాం. సీఎం కావాలని నేను కోరుకోవడం లేదు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. ప్రతి సామాజిక వర్గంలోని నాయకులను ప్రోత్సహిస్తాం." అని విజయసాయిరెడ్డి అన్నారు.

అంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కొత్త రాజకీయ పార్టీ ఆ విర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి కొత్త పార్టీని ప్రకటించారు. 'పరివర్తన రాజనీతి పార్టీ' పేరుతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ వేదికగా నవంబర్ 11న ఉదయం 11 గంటల 31 నిమిషాలకు పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు.

జగన్ వ్యాఖ్యలు.. దివాలాకోరుతనానికి...

నిదర్శనం..!!

దౌర్జన్యం, అరాచకాలు కాదని..అభివృద్ధి చేస్తేనే ఆశీర్వదిస్తామని ప్రజలు నిరూపించారు

- స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారు...
- రాష్ట్ర వ్యాప్తంగా భాజపా సాధించిన విజయం చిన్నపాటిది కాదన్నారు
- క్షేత్రస్థాయిలో భాజపాకు ఉన్న బలానికి ఈ ఫలితాలు నిదర్శనం
- రాబోయే రోజుల్లో ఏపీలో భాజపా మరింత బలపడి ప్రజల మద్దతు కూడగడుతుంది
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందని, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది
- త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భాజపాను ఆదరించాలని కోరారు
- కూటమిలో క్షేత్రస్థాయిలో కొంత సమన్వయం లోపం ఉందని.. అది సహజమే...
- ప్రజల మద్దతు ఉన్నా సమన్వయ లోపంతో కొన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల ఓటమి
- పంచాయతీ ఎన్నికల్లో అలా జరగకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటాం...
- భాజపా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



రాజమహేంద్రవరం: స్థానిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కున్నారంటూ ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ చేసిన ఆరోపణలు ఆయన దివాలా కోరుతనానికి నిదర్శనమని భాజపా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. దౌర్జన్యం, అరాచకాలు కాదని.. అభివృద్ధి చేస్తేనే ఆశీర్వదిస్తామని ప్రజలు నిరూపించారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈక్రమంలో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భాజపా సాధించిన విజయం చిన్నపాటిది కాదన్నారు. క్షేత్రస్థాయిలో భాజపాకు ఉన్న బలానికి ఈ ఫలితాలు నిదర్శనమని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీలో భాజపా మరింత బలపడి ప్రజల మద్దతు కూడగడుతుందని పురందేశ్వరి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందని, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భాజపాను ఆదరించాలని కోరారు. కూటమిలో క్షేత్రస్థాయిలో కొంత సమన్వయం లోపం ఉందని.. అది సహజమేనని అభిప్రాయ పడ్డారు. ప్రజల మద్దతు ఉన్నా సమన్వయ లోపం కారణంగా కొన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఓటమిపాలయ్యారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో అలా జరగకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు.

హైదరాబాద్‌కు పూర్వవైభవం..

ఇదే నా సంకల్పం: సీఎం రేవంత్

భావితరాలకు ఉపయోగపడేలా తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేశాం

'ప్రజల సమక్షంలో నేడు తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం..

చెరువును అద్భుతంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అంకితం చేయనున్నాం

హైదరాబాద్ : మాదాపూర్‌లోని చరిత్రాత్మక తమ్మిడికుంట చెరువు కొత్త శోభను సంతరించుకుంది. పునరుద్ధరణ పనులను పూర్తి చేసుకున్న ఈ చెరువు ఈరోజు (బుధవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంకానుంది. తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. సిటీ ఆఫ్ లేక్స్‌గా హైదరాబాద్‌కు పూర్వవైభవం తీసుకురావడమే సంకల్పమని స్పష్టం చేశారు. భావితరాలకు ఉపయోగపడేలా తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేసినట్లు సీఎం తెలిపారు. 'ప్రజల సమక్షంలో నేడు తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం... హైదరాబాద్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే నా సంకల్పం. భావితరాలకు ఉపయోగపడేలా, హైడ్రా ఆధ్వర్యంలో 30 ఎకరాల్లో తమ్మిడికుంట చెరువును అద్భుతంగా అభివృద్ధి చేసి, నేడు ప్రజలకు అంకితం చేయనున్నాం. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు కూకట్‌పల్లి నల్లచెరువు, బతుకమ్మకుంట, బమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువులను అభివృద్ధి చేసి ప్రారంభించగా, తమ్మిడికుంట నాలుగో చెరువుగా నిలవనుంది. అతి కొద్ది రోజుల్లోనే పునరుద్ధరణ పనులు పూర్తికానున్న మరిన్ని చెరువులను కూడా ప్రారంభిస్తాం' అంటూ ఎక్స్‌లో రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు. ఒకప్పుడు ఆక్రమణలు, చెత్తాచెదారంతో నిండిపోయి



తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ బాధ్యతలను హైడ్రా చేపట్టింది. చెరువులోని వ్యర్థాలను తొలగించడంతో పాటు లోతును కూడా పెంచారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిన్నారులకు కోసం ప్లే ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. చెరువు అభివృద్ధికి ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున తన వంతు సహాయం అందించిన విషయం తెలిసిందే. కొత్త కళను సంతరించుకున్న తమ్మిడికుంట చెరువును ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా.. అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.

శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్.. తిరుమలకు వెళ్లే రైళ్లు రద్దు..

తిరుమల శ్రీవారి దర్శనానికి రైళ్లలో వెళ్లే ప్రయాణికులకు దక్షిణ కోస్తా రైల్వే శాఖ బిగ్ అలర్ట్ ఇచ్చింది. దక్షిణ కోస్తా రైల్వేకు కీలక ముఖద్వారమైన రేణిగుంట జంక్షన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతుండటంతో పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నట్లు జోనల్ అధికారి విజయ్ కిషన్ తెలిపారు. రేణిగుంట యార్డ్ ఆధునీకరణలో భాగంగా నూతనంగా నిర్మించిన బైపాస్ లైన్, అదనపు కిలోమీటర్ రైలు మార్గాల అనుసంధాన పనులను చేపడుతున్నారు. ఈ పనుల కారణంగా నవంబరు 10 నుంచి డిసెంబర్ 27 వరకు రోజువారీ మరియు వీక్లీ రైళ్ల రాకపోకల్లో మార్పులు చేశారు. చెన్నై-తిరుపతి మధ్య నడిచే సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌ను 27 రోజుల పాటు రద్దు చేశారు. అలాగే కడప-అరక్కోణం, తిరుచానూరు-అరక్కోణం, చెన్నై-తిరుచానూరు, గూడూరు-రేణిగుంట, నెల్లూరు-రేణిగుంట ప్యాసింజర్ రైళ్లను 48 రోజుల పాటు రద్దు చేశారు.



తిరుపతి-విశాఖపట్నం మధ్య నడిచే డబుల్ డెక్కర్ రైలును డిసెంబర్ 9 నుంచి 26 వరకు రద్దు చేశారు. తిరుచానూరు నుంచి నాందేడ్, జల్నా, కాచిగూడ, చర్లపల్లి వెళ్లే వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లను రెండు రోజులు రద్దు చేశారు. అలాగే రేణిగుంట-మైసూర్ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 11, 12, 18, 19, 25 తేదీల్లో, తిరుపతి-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 12, 13, 14, 19, 20, 21, 26, 27 తేదీల్లో 8 రోజుల పాటు రద్దు చేశారు. ముంబై నుంచి రేణిగుంట మీదుగా చెన్నై వెళ్లే రైళ్లను గుత్తి, అనంతపురం, ధర్మవరం మీదుగా నడుపుతున్నారు. గూడూరు-చెన్నై రైళ్లను సూళ్లూరుపేట మీదుగా దారి మళ్లించారు. అలాగే రేణిగుంట మీదుగా హౌరా, ఢిల్లీ, కన్యాకుమారి, త్రివేండ్రం, బెంగళూరు, మైసూర్ వెళ్లే రైళ్లు గుత్తి, ధర్మవరం మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తగిన విధంగా ప్రయాణ ప్రణాళికలు వేసుకోవాలని రైల్వే శాఖ కోరింది.

మూడో జేఐఎస్‌సీ సమావేశం..
సింగపూర్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించి పరస్పర సహకారం..
భవిష్యత్తు కార్యాచరణపై ఏపీ ప్రభుత్వం,
సింగపూర్ ప్రతినిధి బృందం సమీక్షించాయి
అమరావతి అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతిపై జేఐఎస్‌సీ చర్చించింది
స్పైసీ ఫుడ్.. స్పీడీ అప్రూవల్స్ మా స్టైల్
ఆంధ్రాలో 'నాన్ స్పైసీ' అనేది మెనూలో ఉండదని చమత్కరించారు
ఘాటైన ఆహారం.. వేగంగా అనుమతులు.. ఇదే ఆంధ్రా స్టైల్
స్పైసీ ఫుడ్.. స్పీడీ అప్రూవల్స్... ఇదే ఆంధ్రా విధానం
విశాఖలో ఈ నెల 12, 13 తేదీల్లో ఈ సమిట్ జరగనుంది : లోకేశ్

అమరావతి: రాజధాని అమరావతిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మూడో 'జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ' సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించి పరస్పర సహకారం, భవిష్యత్తు కార్యాచరణపై ఏపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రతినిధి బృందం సమీక్షించాయి. అమరావతి అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతిపై జేఐఎస్‌సీ చర్చించింది.



స్పైసీ ఫుడ్.. స్పీడీ అప్రూవల్స్ మా స్టైల్: లోకేశ్

విశాఖకు విచ్చేసిన అంతర్జాతీయ ప్రతినిధులకు మంత్రి నారా లోకేశ్ వినూత్న స్వాగతం పలికారు. ఆంధ్రాలో 'నాన్ స్పైసీ' అనేది మెనూలో ఉండదని చమత్కరించారు. ఘాటైన ఆహారం.. వేగంగా అనుమతులు.. ఇదే ఆంధ్రా స్టైల్ అంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. స్పైసీ ఫుడ్.. స్పీడీ అప్రూవల్స్... ఇదే ఆంధ్రా విధానమన్నారు. 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ప్రపంచ ప్రతినిధులను లోకేశ్ ఆహ్వానించారు. విశాఖలో ఈ నెల 12, 13 తేదీల్లో ఈ సమిట్ జరగనుంది.

ఏపీలో నవజాత శిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా వైద్యులకు ప్రత్యేక శిక్షణ

అమరావతి : నవజాత శిశువుల సంరక్షణపై ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. శిశువుల ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన 'ఎఫ్‌బీఎన్‌సీ' (ఫెసిలిటీ బేస్డ్ న్యూబోర్న్ కేర్) పోర్టల్ వినియోగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ మేరకు పోర్టల్ వినియోగంపై వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణను కల్పిస్తూ మంగళగిరిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కాగా.. జాతీయ ఆరోగ్య మిషన్ కింద నిర్వహించే ఈ పోర్టల్‌ను..



నవజాత శిశువుల మరణాల సంఖ్యను తగ్గించేందుకు, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు రూపొందించారు. నవజాత శిశువుల ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన 'ఎఫ్‌బీఎన్‌సీ' పోర్టల్ వినియోగాన్ని బలోపేతం చేసేందుకు ఏపీ వైద్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ పోర్టల్ వినియోగంపై వైద్య సిబ్బందికి రెండు రోజుల పాటు మంగళగిరి సమీపంలోని చినకాకానిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. జాతీయ ఆరోగ్య మిషన్ (చీనవీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా.. 70 ఆరోగ్య కేంద్రాలకు చెందిన 210 మంది వైద్యులు, నర్సులు, సిబ్బంది.. ఈ శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాగా.. వారికి శిశువుల ఆరోగ్య వివరాల నమోదు, ఆసుపత్రి వైద్య సేవలపై శిక్షణ అందించారు. పోర్టల్ సమాచార విశ్లేషణ ద్వారా ఎస్ఎన్‌సీయూ, ఎన్‌బీఎస్‌యూ విభాగాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తూ.. సమగ్ర సమాచార నమోదు ద్వారా నవజాత శిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా పనిచేస్తున్నామని వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ డా. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు..

వచ్చే ఏడాది నుంచే 10+2 విధానం అమలు! సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

తెలంగాణలో విద్యా రంగంలో కీలక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో 10ం2 విద్యా విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.



విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు కలగకుండా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేలా సంస్కరణలు అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మారుతున్న కాలానికి అవసరమైన నైపుణ్యాలు, ఆధునిక బోధనా పద్ధతులకు విద్యలో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచే 10ం2 విధానం...

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచే 10ం2 విద్యా విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠశాల విద్యను సమగ్రంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. 12వ తరగతి స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యా దశగా పరిగణించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బోధనా విధానాలను రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన బోధన, మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. సంస్కరణల అమలులో ఏ ఒక్క విద్యార్థికీ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కాశ్మీర్‌లో ఉగ్రదాడి.. ముగ్గురు CRPF జవాన్లకు గాయాలు!

భారత సరిహద్దు రాష్ట్రమైన జమ్ముకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదుల దాడి కలకలం రేపింది. కుల్గామ్‌లోని సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అయితే ఈ దాడిలో ఎవరికైనా గాయాలు అయ్యాయని అని ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు.



భారత సరిహద్దుల్లో మరోసారి కాల్పుల మోత మోగింది.. జమ్ముకశ్మీర్‌లో కుల్గాం జిల్లాలో సీఆర్పీఎఫ్ సిబ్బందిపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. దీంతో వెంటనే అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ సిబ్బంది వారిని దాడిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. వారిపై ఎదురుకాల్పులు జరపడంతో అక్కడి నుంచి వారు పారిపోయినట్టు సమాచారం. అయితే ఈ ఉగ్రదాడిలో భారత్‌కు చెందిన ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలైనట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాజాగా ఉగ్రవాదుల కాల్పులపై సీఆర్‌పీఎఫ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తుల కాల్పులు సీఆర్పీఎఫ్ జవాన్ల క్యాంప్‌పై కాల్పులు జరిపినట్టు పేర్కొంది.. అప్రమత్తమైన జవాన్లు వెంటనే తిరిగి కాల్పులు జరపగా.. వాళ్లు బైక్‌పై అక్కడి నుంచి పారిపోయినట్టు తెలిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లకు గాయాలు అయ్యాయని.. వారిని వెంటనే చికిత్స నిమిత్తం అనంత్‌నాగ్ ఆసుపత్రికి తరలించినట్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ ఉగ్రవాదుల కోసం జవాన్లు సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టినట్టు సీఆర్‌పీఎఫ్ తన ప్రకటనలో చెప్పుకొచ్చింది.

తెలుగు రాష్ట్రాల్లో పడిపోయిన కూరగాయల ధరలు..

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు దిగొస్తున్నాయి. ఉల్లిపాయలు, టమాటా ధరలు పడిపోతున్నాయి. గత కొద్ది నెలల క్రితం కిలో ఉల్లి రూ.100కి చేరుకోగా.. ఇప్పుడు భారీగా పడిపోయింది. ఎల్‌నినో ప్రభావంతో కూరగాయల ధరలు రాబోయే రోజుల్లో పెరిగిపోతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు తగ్గుతున్నాయి. దీంతో ఇది సామాన్యులకు ఊరట కల్గిస్తోంది. గత కొంతకాలంగా ధరలు పెరిగిపోతుండగా.. ఇప్పుడు దిగిస్తుండటంతో సామాన్య, మధ్యగరతి ప్రజలు కాస్త ఊరట చెందుతున్నారు. గత కొద్ది నెలల క్రితం కోలో టమాటా రూ.60కి చేరుకోగా.. కిలో ఉల్లి రూ.100కి ఎగబాకింది. అయితే ప్రస్తుతం ధరలు డౌన్ అయ్యాయి. కిలో టమాటా రూ.30కి లభిస్తుండగా.. ఉల్లి రూ.60కి విక్రయిస్తున్నారు. రోజూ వంటిల్లో ఉపయోగించే ఈ కూరగాయల ధరలు తగ్గడం వల్ల సామాన్యుల బడ్జెట్‌ను అదుపులో ఉంచుతోంది. నవంబర్ 11వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ఎలా ఉన్నాయనేది ఒకసారి చూద్దాం.

కూకట్‌పల్లి రైతు బజార్‌లో నేటి ధరలివే.. కూకట్ పల్లి మోడ్రన్ అండ్ మోడల్ రైతు బజార్‌లో కిలో టమాటా రూ.23, వంకాయ రూ.18, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.50, బజ్జీ మిర్చి రూ.55, కాకరకాయ రూ.31,



బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.16, చిక్కుడుకాయ రూ.65, క్యారెట్ రూ.55, కాలీఫ్లవర్ రూ.25, దొండకాయ రూ.23, చిక్కుడు కాయలు రూ.50, గోరుచిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.19, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.19కు అమ్ముతున్నారు. స్థానిక కీరదోస రూ.18, ఇటాలియన్ కీరదోస రూ.28, దోసకాయ రూ.28, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.23, కందగడ్డ రూ.45, పచ్చి ఉల్లిపాయలు రూ.40, ఎండు ఉల్లిపాయలు రూ.40, చింతకాయ రూ.45, పచ్చి మామిడికాయలు రూ.15 నుంచి రూ.20కు లభిస్తున్నాయి.పచ్చి అరటికాయలు)ఒక్కొక్కటి రూ.8 నుంచి రూ.10, చామగడ్డ రూ.40, ముల్లంగి ఒక్కటి రూ.6 నుంచి రూ.8, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.25గా కొనసాగుతున్నాయి. అలాగే నిమ్మకాయలు డజను రూ.50 నుంచి రూ.60 వరకు, మునగకాయ ఒక్కటి రూ.8 నుంచి రూ.10 వరకు, బొప్పాయి కిలో రూ.50, పుట్టగొడుగులు 200 గ్రాములు రూ.50 వరకు పలుకుతున్నాయి. ఎండు మిర్చి కేజీ రూ.280, పాత అల్లం రూ.180, కొత్త అల్లం రూ.120, వెల్లుల్లి రూ.260, చింతపండు రూ.160, ఎర్ర మిరపకాయలు రూ.80, ఉసిరికాయలు రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.28, వేరుశనగ కాయలు రూ.60, అలసందలు రూ.35, ఆకాకరకాయలు రూ.85గా ఉన్నాయి.

విజయవాడలో కూరగాయల ధరలు.. విజయవాడలోని రైతు బజార్లలో కిలో టమాటా రూ.30, వంగ రూ.36, బజ్జిమిర్చి రూ.31, క్యాబేజీ రూ.25, బంగాళదుంప రూ.26, క్యాప్సికం రూ.65, చిలకదదుంప రూ.45, బెండ రూ.28, కాకర రూ.34, క్యారెట్ రూ.49, గోరుచిక్కుడు రూ.36, ఉల్లిపాయలు రూ.35, చామ రూ.35, బీన్స్ రూ.86, బీట్ రూట్ రూ.36, కంద రూ.39, కీరదోస రూ.45, సొర రూ.20, పొట్లకాయ రూ.20 పలుకుతున్నాయి.

సంపాదకీయం

ఎమ్మెల్యేల్లో కలవరం..
మూడు రోజుల పాటు హోటల్‌కే పరిమితం..

సీఎం విజయ్ మాస్టర్ ప్లాన్!

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి విజయ్ తన పార్టీ ఎమ్మెల్యేలతో కీలక సమావేశానికి సిద్ధమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహాబలిపురంలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఎమ్మెల్యేలతో ఆయన భేటీ కానున్నారు. ఈ సమావేశం నేపథ్యంలో ఎమ్మెల్యేలు మూడు రోజుల పాటు హోటల్‌లోనే ఉండాలని సీఎం విజయ్ ఆదేశించినట్లు సమాచారం.

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి విజయ్ తన పార్టీ ఎమ్మెల్యేలతో కీలక సమావేశానికి సిద్ధమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహాబలిపురంలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో ఎమ్మెల్యేలతో ఆయన భేటీ కానున్నారు. ఈ సమావేశం నేపథ్యంలో ఎమ్మెల్యేలు మూడు రోజుల పాటు హోటల్‌లోనే ఉండాలని సీఎం విజయ్ ఆదేశించినట్లు సమాచారం. ఇటీవల కొందరు ఎమ్మెల్యేలు విపక్షాలతో బేరసారాలు సాగిస్తున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై సీఎం విజయ్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల మధ్య ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయనే అంశంపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఎమ్మెల్యేలు మినహా ఇతరులెవరూ హోటల్‌లోకి రావొద్దని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో హోటల్ పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇక డిప్యూటీ స్పీకర్ వ్యవహారం కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశముంది. అలాగే కలెక్టర్‌ను బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలపైనా విజయ్ ఎమ్మెల్యేలతో మాట్లాడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మూడు రోజుల పాటు ఎమ్మెల్యేలను ఒకే చోట ఉంచాలన్న నిర్ణయం వెనుక రాజకీయ వ్యూహం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. ఈ భేటీలో విజయ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారోనని తమిళనాడు రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.



NPS వాత్సల్య: మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు నిధి..!

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఆర్థికంగా సురక్షితం చేసేందుకు ఉద్దేశించిన ప్రముఖ పథకమే వీఐ వాత్సల్య. సెప్టెంబర్ 2024లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకంలో, మైనర్ పేరు మీద తల్లిదండ్రులు లేదా సంరక్షకులు నిలకడగా పెట్టుబడి పెట్టవచ్చు. అయితే, అత్యవసర పరిస్థితుల్లో పిల్లలకు 18 ఏళ్ల నిండకముందే ఈ ఖాతా నుండి డబ్బు తీయవచ్చా? పన్ను మినహాయింపులు ఎలా ఉంటాయి? అనే విషయాలను వివరంగా తెలుసుకుందాం.

NPS వాత్సల్య పథకం పిల్లల దీర్ఘకాలిక భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహిస్తుంది. ఈ ఖాతా నుండి 18 ఏళ్ల కంటే ముందే నగదు ఉపసంహరణకు కఠినమైన నిబంధనలు ఉన్నాయి. ఖాతా ప్రారంభించి 3 ఏళ్లు పూర్తయిన తర్వాతే విద్యావసరాలు, వైద్య ఖర్చులు లేదా వైకల్యం వంటి అత్యవసర పరిస్థితులకు మాత్రమే జమ చేసిన మొత్తం నుండి గరిష్టంగా 25శాతం వరకు పాక్షికంగా వెనక్కి తీసుకోవచ్చు. పిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఇది సాధారణ వీఐ టయర్-1 ఖాతాగా మారుతుంది. అంటే ఏమిటి..? ఈ పథకం పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..



18 ఏళ్ల కంటే ముందే విత్‌డ్రా చేయవచ్చా?

NPS వాత్సల్య ఖాతాను అత్యవసర నిధి లాగా ఎప్పుడంటే అప్పుడు వాడుకోవడానికి వీలులేదు. ముందస్తు ఉపసంహరణలపై కఠిన పరిమితులు ఉన్నాయి:

లాక్-ఇన్ పీరియడ్: ఖాతా ప్రారంభించిన కనీసం 3 సంవత్సరాల తర్వాతే పాక్షిక ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

ఉపసంహరణ పరిమితి: తల్లిదండ్రులు లేదా సంరక్షకులు జమ చేసిన అసలు మొత్తంలో గరిష్టంగా 25శాతం వరకు మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. దీనిపై వచ్చిన లాభాలు/రిటర్న్స్ ఆ లెక్కింపులోకి రావు.

నిర్దిష్ట కారణాలు: పిల్లల ఉన్నత చదువులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యల చికిత్స లేదా 75శాతం కంటే ఎక్కువ వైకల్యం సంభవించినప్పుడు మాత్రమే ఈ డబ్బును తీసుకోవచ్చు. పరిమితి: పిల్లలకు 18 ఏళ్లు వచ్చేలోపు గరిష్టంగా 3 సార్లు మాత్రమే పాక్షికంగా నగదు వెనక్కి తీసుకోవడానికి అనుమతి ఉంటుంది. 18 ఏళ్లు నిండిన తర్వాత ఏమి జరుగుతుంది? పిల్లలకు 18 ఏళ్లు నిండిన వెంటనే వీఐ వాత్సల్య ఖాతా సాధారణ వీఐ టయర్-× ఖాతాగా మారుతుంది. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత సదరు వ్యక్తి ఖాతాను కొనసాగించవచ్చు లేదా నిష్క్రమించవచ్చు. రూ. 8 లక్షల లోపు కార్పస్: మొత్తం జమ అయిన నిధి రూ. 8 లక్షలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే, 100శాతం మొత్తాన్ని ఒకేసారి విత్‌డ్రా చేసుకోవచ్చు. రూ. 8 లక్షల కంటే ఎక్కువ ఉంటే: కార్పస్ రూ. 8 లక్షలు దాటితే, కనీసం 20శాతం మొత్తాన్ని పెన్షన్ ఇచ్చే యాన్యుటీ ప్లాన్‌లో పెట్టుబడి పెట్టాలి. మిగిలిన 80శాతం మొత్తాన్ని లంప్‌సమ్‌గా ఉపసంహరించుకోవచ్చు.

పన్ను ప్రయోజనాలు... ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జజఇ(1దీ) కింద వీఐ వాత్సల్యలో తల్లిదండ్రులు చేసే డిపాజిట్లకు సంవత్సరానికి రూ. 50,000 వరకు అదనపు పన్ను మినహాయింపు పొందే అవకాశం ఉంది. సమర్థవంతమైన దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికకు వీఐ వాత్సల్య చాలా మంచి ఎంపిక. కానీ ఉపసంహరణ నిబంధనలు కఠినంగా ఉన్నందున, రోజువారీ లేదా స్వల్పకాలిక అత్యవసరాల కోసం దీన్ని కాకుండా, పిల్లల భవిష్యత్తు నిధిగా మాత్రమే పరిగణించడం ఉత్తమం.

ఏపీకి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: కూటమి నేతలు

విశాఖపట్నం: విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సు ద్వారా మరో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని కూటమి నేతలు తెలిపారు. గతం కన్నా మిన్నగా సదస్సును నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే చేసుకున్న ఎంఓయూల్లో 75 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు చేపట్టామని వివరించారు. "సదస్సులో భాగంగా 400కుపైగా బిజినెస్ టు బిజినెస్ సమావేశాలు జరగనున్నాయి. 58 దేశాలకు చెందిన ప్రతినిధులు వస్తున్నారు. ఈ సదస్సుకు సమాంతరంగా ఏపీ వుమెన్ అండ్ గ్రోత్ సమిట్ కూడా నిర్వహించనున్నాం" అని మంత్రి డీఎస్‌బీవీ స్వామి విశాఖపట్నంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ.. "గత రెండున్నరేళ్లలో దాదాపు రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయి. వాటిలో రూ.16 లక్షల కోట్ల మేర క్యాబినెట్‌లో ఆమోదం పొందాయి. మరిన్ని పెట్టుబడులు సాధించే దిశగా ఈ సదస్సు మంచి అడుగు" అని పేర్కొన్నారు. పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 160 ఎంఓయూలు చేసుకోనున్నట్లు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఇన్వెస్టర్లు ఏపీ దిశగా మొగ్గు చూపేందుకు కారణం కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమేనని ఎమ్మెల్యే వంశీకృష్ణ చెప్పారు.



లోకేశ్.. జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్: చింతకాయల విజయ్

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు, పారిశ్రామికవేత్తలకు సౌకర్యాలు సమకూర్చడం వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని ఎంపీ చింతకాయల విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్‌ను.. 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'గా పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి విజయం కట్టబెట్టారని పేర్కొన్నారు.

విరపురం మఠం నూతన దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న
ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి దంపతులు

కర్ణాటక ప్రముఖులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నవంబరు 11, అమరావతి వెలుగు : కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జిల్లా సాగర్ తాలూకాలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన విరపురం మఠంలో నూతనంగా నిర్మించిన దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, ఆయన సతీమణి బుసినే రామాంజినమ్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మఠంలో నిర్వహించిన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమాలు, ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.







నూతనంగా నిర్మించిన దేవాలయంలో స్వామివారి ఆశీస్సులు పొందుతూ, లోకక ల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. విరపురం మఠం నూతన దేవాలయ నిర్మాణం పూర్తి కావడంతో భక్తుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. దేవాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మఠాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, హోమాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మఠ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన పలువురు రాజకీయ, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి తనయుడు, శివమొగ్గ పార్లమెంట్ సభ్యుడు బి.వై.రాఘవేంద్ర, కర్ణాటక మంత్రి లక్ష్మన్న, మంత్రి రుద్రప్ప లంబాడి, ఎమ్మెల్యే హెచ్.కె. పాటిల్ తదితరులు పాల్గొని దేవాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలుసుకోవడంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు మఠం నిర్వాహకులు, ఇతర ప్రముఖులతో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలూరు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి దంపతులు కర్ణాటక రాష్ట్రంలోని విరపురం మఠం దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరుకావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు భక్తుల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

భక్తుల అభిప్రాయాల ఆధారంగా
టీటీడీ సేవల్లో మార్పులు

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత..

నందకం యాప్ సమస్యలకు 24 గంటల్లో పరిష్కారం

తిరుమల, నవంబరు 11, అమరావతి వెలుగు : టీటీడీ సేవలపై భక్తుల అభిప్రాయాలు, ఫిర్యాదుల పరిష్కారంపై అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి సమీక్ష నిర్వహించారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహం సుధర్మ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో అభిప్రాయ సేకరణ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఈ నందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారి సూచనల ఆధారంగా అవసరమైన మార్పులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం కేంద్రంలో సమాచార రిసెప్షన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, వసతి సముదాయాల్లో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. నందకం యాప్‌ను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ, సాంకేతిక సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. లగేజీ కౌంటర్ల వద్ద సీసీటీవీ కెమెరాలు, ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని, నీరు, విద్యుత్ పొదుపుపై భక్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. టీటీడీ సేవల నాణ్యత పెంపునకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు ఈవో సూచించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ ఎన్నికలపై
పోలీసుల అవగాహన

పుట్టపర్తి, నవంబరు 11, అమరావతి వెలుగు : గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పర్యటిస్తూ ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల పట్ల అభిమానం, విభేదాలతో గొడవలు, ఘర్షణలకు దిగరాదని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని సూచిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరుతున్నారు. అనంతరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అధికారులు తెలిపారు.



ముందస్తు అడ్మిషన్ల దందాకు అడ్డుకట్ట వేయాల్సిందే..!

నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

విద్యాశాఖ అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టాలి -- పీడీఎస్‌యూ డిమాండ్

గుంతకల్లు, నవంబరు 11, అమరావతి వెలుగు : ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ల ప్రచారం నిర్వహించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని హెచ్చరించింది. గుంతకల్లు పట్టణంలోని టీపీఐ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పీడీఎస్‌యూ పట్టణ విస్తృత సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు పి. అఖిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పీడీఎస్‌యూ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ.. 2027 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పట్టణంలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరుతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించి ముందుగానే అడ్మిషన్లు పొందేందుకు ప్రయత్నించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే విధానాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మేల్కొని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ముందస్తు అడ్మిషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో



పీడీఎస్‌యూ గుంతకల్లు పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా పి. కమల్, కార్యదర్శిగా తలారి సాయి, సహాయ కార్యదర్శిగా బి. నవీన్, కోశాధికారిగా బి. రోహిత్, ఉపాధ్యక్షులుగా ఎం. అజయ్, పి. సాయి ఎన్నికయ్యారు. వీరితో పాటు ఆరుగురు కార్యవర్గ సభ్యులు, 18 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమ విధానాలను అడ్డుకోవడమే లక్ష్యంగా నూతన కమిటీ పనిచేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల నిర్వహణకు
31 మంది గెజిటెడ్ అధికారుల నియామకం

అనంతపురం, నవంబరు 11, అమరావతి వెలుగు : మండల ప్రజా పరిషత్‌లలో కో-ఆప్టెడ్ సభ్యుల ఎంపికతో పాటు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో, జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 31 మంది ప్రభుత్వ గెజిటెడ్ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. బుధవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 31 మండలాలకు ఒక్కొక్కరి చొప్పున 31 మంది అధికారులను ప్రత్యేక సమావేశాల నిర్వహణకు గెజిటెడ్ అధికారులుగా నియమించినట్లు పేర్కొన్నారు. వీరు ఆయా మండలాల్లో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి, కో-ఆప్టెడ్ సభ్యుల ఎంపికతో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు.

నియమితులైన అధికారుల వివరాలు :

అనంతపురం	– పి.నారాయణస్వామి
ఆత్మకూరు	– కిరణ్ కుమార్ రెడ్డి
బుక్కరాయసముద్రం	– బి.ఎన్.శ్రీదేవి
గార్లదిన్నె	– ఎస్.ఎం.మంజుల
కూడేరు	– సాజిదా బేగం
నార్పల	– ఎన్.భారతి
పెద్దపప్పూరు	– పి.ఎం.పెన్నేశ్వరి
పుట్లూరు	– బి.నాగరాజు
రాప్తాడు	– ఎం.రవి
సింగనమల	– సి.లలితమ్మ
తాడిపత్రి	– ఎస్.ఖాదర్ భాష
యల్లనూరు	– జి.హర్షద్ వలి
బెలుగుప్ప	– బి.ఎన్.ఎన్.ప్రసాద్
బొమ్మనహాల్	– గోపాల్ నాయక్
బ్రహ్మసముద్రం	– ఎన్.పి.ఎల్లప్ప
డి.హీరేహాళ్	– రామచంద్రుడు
గుమ్మగట్ట	– బి.శ్రీనివాసులు
కళ్యాణదుర్గం	– ఎస్.వెంకటేశ్వర్లు
కంబదూరు	– ఎన్.సలీం భాష
కనేకల్	– సి.హెచ్.లక్ష్మీ శైలజ
కుందుర్పి	– కె.నాగలింగేశ్వరరెడ్డి
రాయదుర్గం	– వి.అమరేశప్ప
సెట్టూరు	– బి.శ్రీనివాసులు
గుత్తి	– వెంకటరాముడు
గుంతకల్లు	– కుష్బూ కొఠారి
పామిడి	– మహమ్మద్ రఫీ
పెద్దవడుగూరు	– వెంకటరమణ నాయక్
ఉరవకొండ	– ఎన్.సాలురెడ్డి
వజ్రకరూరు	– రామకృష్ణ
విడపనకల్లు	– నాసరరెడ్డి
యాడికి	– కె.షమీమ్ భాష

జిల్లాలో మండల పరిషత్ ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు.



నగరాల సామాజిక వర్గానికి
మరో అవకాశం కల్పించాలి!

కో-ఆప్షన్ సభ్యురాలిగా మాజీ కార్పొరేటర్ నాగోతి నాగమణిని ఎంపిక చేయాలి


టీడీపీ అధిష్ఠానానికి నగరాల సామాజిక వర్గ ప్రతినిధుల విజ్ఞప్తి

విజయవాడ నవంబరు11, అమరావతి వెలుగు : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో కో-ఆప్షన్ సభ్యురాలిగా నగరాల సామాజిక వర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ నాగోతి నాగమణికి అవకాశం కల్పించాలని ఆ సామాజిక వర్గ ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కోరుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గణనీయమైన ఓటు బ్యాంకు కలిగిన నగరాల సామాజిక వర్గానికి టీడీపీ ఒకే ఒక్క కార్పొరేటర్ టికెట్ కేటాయించగా, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజయం సాధించడం పట్ల ఆ వర్గంలో ఆనందం వ్యక్తమవుతోంది. అయితే, రాజకీయంగా బలమైన ప్రాతినిధ్యం కలిగిన తమ సామాజిక వర్గానికి మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేయనున్న కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో టీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ నాగోతి నాగమణికి అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. గతంలో కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం, ప్రజలతో ఉన్న సంబంధాలు ఆమెకు అదనపు అర్హతలని పేర్కొంటున్నారు. ఈ విషయంపై విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి, నగర మేయర్ వంగవీటి రాధా, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్నతో పాటు నాగుల్ మీరా, ఎం.ఎస్. బేగ్ తదితర పార్టీ ముఖ్య నాయకులు సానుకూలంగా ఆలోచించాలని నగరాల సామాజిక వర్గ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే అంశంపై పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్నను నగరాల సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు కలిసి తమ అభిప్రాయాన్ని, విజ్ఞప్తిని తెలియజేసినట్లు సమాచారం. పార్టీకి అండగా నిలుస్తున్న బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యంలోనూ సముచిత స్థానం కల్పించాలని, నాగోతి నాగమణికి కో-ఆప్షన్ సభ్యురాలిగా అవకాశం ఇవ్వడం ద్వారా నగరాల సామాజిక వర్గానికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

టీటీడీ అదనపు ఈవోకు డీడీ అందజేసిన హైదరాబాద్ భక్తుడు

తిరుమల, నవంబరు 11, అమరావతి వెలుగు : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన భక్తుడు పి.ఎస్. శాస్త్రి రూ.11 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు బుధవారం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరిని కలిసి విరాళానికి సంబంధించిన డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సాధికార మండలి సభ్యుడు వి. వినయ్ చంద్ పాల్గొన్నారు. అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం అందించిన దాతను టీటీడీ అధికారులు అభినందించారు.



రైతు భూ సమస్య పరిష్కారానికి హెచ్ఆర్‌జీఎంఎస్ ప్రత్యేక చొరవ

బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు...న్యాయం జరగకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు - గుత్తా భాస్కర నాయుడు,ఖాజావలి

తాడిపత్రి, నవంబరు 11, అమరావతి వెలుగు : రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని,బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుత్తా భాస్కర నాయుడు,స్టేట్ మీడియా సెక్రటరీ ఖాజావలి స్పష్టం చేశారు.సంస్థ చైర్మన్ కాకర్ల సరస్వతి సూచనల మేరకు ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కుంకుపాడు గ్రామ పరిధిలోని వల్లభనేని వెంకట్రావు పొలం సమస్య పరిష్కారానికి సంస్థ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.తన పొలానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ వల్లభనేని వెంకట్రావు తాడిపత్రిలోని హెచ్ఆర్‌జీఎంఎస్ కార్యాలయానికి వచ్చి తన సమస్యను వివరించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.బాధిత రైతు సమస్యను పరిశీలించిన గుత్తా భాస్కర నాయుడు,ఖాజావలి వెంటనే స్పందించి ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కుంకుపాడు గ్రామానికి వెళ్లారు.అక్కడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్,సర్వేయర్ కళ్యాణ్, తో కలిసి సంబంధిత పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం అద్దంకి తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ చరణ్‌ను కలిసి రైతు ఎదుర్కొంటున్న సమస్యను వివరించి,సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.దీనిపై స్పందించిన తహసీల్దార్ చరణ్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుత్తా భాస్కర నాయుడు మాట్లాడుతూ.....రైతులు తమ భూముల సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. బాధిత రైతు తమ సంస్థను ఆశ్రయించిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి సంబంధిత అధికారులను కలిశామని తెలిపారు.అధికారులు ఇచ్చిన హామీ మేరకు సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.రైతుకు న్యాయం జరగకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.స్టేట్ మీడియా సెక్రటరీ ఖాజావలి మాట్లాడుతూ.... హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ కేవలం ఫిర్యాదులు స్వీకరించే సంస్థ మాత్రమే కాదని,బాధితుల సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పోరాడే సంస్థ అని పేర్కొన్నారు.సామాన్య ప్రజలు,రైతులకు ఎక్కడ అన్యాయం జరిగినా సంస్థ వారి పక్షాన నిలుస్తుందని తెలిపారు.వల్లభనేని వెంకట్రావు పొలం సమస్యను అధికారులు ప్రత్యేకంగా పరిగణించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఇచ్చిన హామీ మేరకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.బాధితుడికి న్యాయం చేసే విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగినా స్పందించి,వారి హక్కుల పరిరక్షణకు ముందుండి పోరాడుతామని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు.





సిస్టర్ లక్ష్మి, బ్రదర్ గోపి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో స్పెషల్ పీస్ ఫెస్టివల్..

అంతర్జాతీయ ప్రేరణాత్మక వక్త సిస్టర్ బీకే శివాని ఆధ్యాత్మిక సందేశం

ఎస్.జి. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహణ.. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ హాజరు













పుట్టపర్తి, నవంబరు 11, అమరావతి వెలుగు : ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, శివదర్శన్ ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు సిస్టర్ లక్ష్మి, బ్రదర్ గోపి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి సమీపంలోని మామిళ్లకుంట క్రాస్ వద్ద ఉన్న ఎస్.జి. కన్వెన్షన్ హాల్‌లో 'స్పెషల్ పీస్ ఫెస్టివల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6.45 నుంచి 9.05 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అంతర్జాతీయ ప్రేరణాత్మక వక్త సిస్టర్ బీకే శివాని ముఖ్య ప్రసంగం చేసి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.

అంతరంగిక ఆనందమే నిజమైన సంతోషం... 'ఓవర్ కమింగ్ ఓవర్ థింకింగ్' అనే అంశంపై సిస్టర్ బీకే శివాని మాట్లాడుతూ.. అతిగా ఆలోచించే స్వభావాన్ని అధిగమించి మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు. బాహ్య వస్తువులు, వ్యక్తులు, పరిస్థితులపై ఆధారపడకుండా మనలోనే ఆనందాన్ని కనుగొనాలని తెలిపారు. సానుకూల ఆలోచనలు, ప్రశాంతమైన మనస్తత్వం ఒత్తిడి, ఆందోళన, ప్రతికూల భావాలను తగ్గిస్తాయని వివరించారు. 'వినండి.. అనుభూతి చెందండి.. ఆచరణలో పెట్టండి' అనే సందేశంతో జీవితంలో మార్పు సాధించాలని పిలుపునిచ్చారు.



ఆత్మస్పృహతోనే ఆత్మబలం... ఆత్మస్పృహను పెంపొందించుకోవడం ద్వారా అంతర్గత శక్తిని గుర్తించవచ్చని సిస్టర్ బీకే శివాని పేర్కొన్నారు. భగవంతునితో అనుసంధానమై ధ్యానం, ఆధ్యాత్మిక చింతనకు సమయం కేటాయించాలని సూచించారు. కుటుంబ, సామాజిక సంబంధాల్లో ప్రేమ, గౌరవం, సహనం, కృతజ్ఞత, కరుణ వంటి విలువలను అలవర్చుకోవాలని తెలిపారు. మంచి సంస్కారాలు, సత్ప్రవర్తనతోనే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని వివరించారు.

మొబైల్ వినియోగంపై సూచనలు... అవసరానికి మించి మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల వినియోగం మానసిక ప్రశాంతతకు ఆటంకం కలిగిస్తుందని అన్నారు. నిద్రకు ముందు, ఉదయం నిద్రలేచిన వెంటనే మొబైల్ చూడకుండా, రోజులోని మొదటి గంటను ధ్యానం, సానుకూల ఆలోచనలకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్‌తో పాటు డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, పుట్టపర్తి ఆర్డీఓ కుమారి సువర్ణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్, వైద్యులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బ్రహ్మకుమారీ సోదరీమణులు, సోదరులు, సాయి భక్తులు, ఆధ్యాత్మిక సాధకులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.

స్థానిక ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి..

వైఎస్ జగన్ ఆరోపణలు

తాడేపల్లి, నవంబరు 11, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల్లో అడుగడుగునా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తాడేపల్లిలో పలు జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో సమావేశమైన ఆయన ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఫలితాలపై చర్చించారు. పార్టీ శ్రేణులు పట్టుదలతో పోరాడాయని అభినందించారు. 2024 ఎన్నికలతో పోలిస్తే వైఎస్సార్‌సీపీ ఓటింగ్ శాతం పెరిగిందని, ఎన్నికలు సజావుగా జరిగి ఉంటే మరింత మెరుగైన ఫలితాలు వచ్చేవని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఓట్ల లెక్కింపు వరకు అక్రమాలు చోటుచేసుకున్నాయని, రీకౌంటింగ్‌ల పేరుతో ఫలితాలను తారుమారు చేశారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. నామినేషన్ల ఉపసంహరణకు అభ్యర్థులపై ఒత్తిళ్లు తెచ్చారని, కౌంటింగ్ కేంద్రాల్లో బౌన్సర్లను ఏర్పాటు చేశారని, చెల్లని ఓట్ల పేరుతో తమ పార్టీ ఓట్లను తొలగించారని ఆరోపించారు. విద్యుత్ సరఫరా నిలిపివేత, రీకౌంటింగ్‌లో పక్షపాతం, అదనపు బ్యాలెట్ పత్రాల పంపిణీ వంటి అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తీరును విమర్శించారు.



అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా...

జాతీయ విద్యా దినోత్సవం

అనంతపురం, నవంబరు 11, అమరావతి వెలుగు : భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉర్దూ విభాగం, ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హైదరాబాద్‌కు చెందిన ఉర్దూ పరిశోధకురాలు ఝాన్సీ, కదిరికి చెందిన ప్రముఖ ఉర్దూ కవి ఆరిఫ్ అమిని, ఉర్దూ విభాగాధిపతి డాక్టర్ జంషీద్ బేగం, ఆల్ మేవా రాష్ట్ర నాయకులు మక్బూల్, ఫక్రుద్దీన్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు. తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విద్య అందాలన్న సంకల్పంతో కృషి చేసిన గొప్ప విద్యావేత్త ఆజాద్ అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రతోపాటు దేశ విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలను వివరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.





విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ సేవలు చిరస్మరణీయం

: మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

అనంతపురం, నవంబరు 11, అమరావతి వెలుగు : భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1888 నవంబరు 11న జన్మించిన ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య వంటి పథకాల ద్వారా విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.





తలుపుల, ఎన్‌పి.కుంట మండలాలకు నేటి సాయంత్రం

కాలువ ద్వారా నీటి విడుదల

కదిరి, నవంబరు11, అమరావతి వెలుగు తలుపుల, ఎన్‌పి.కుంట మండలాల రైతులు, ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నేటి సాయంత్రం మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయ నున్నట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఎల్‌ని నో ప్రభావంతో నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందు చూపుతో రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేశారన్నారు. రైతుల ఇబ్బందులు, మామిడి తోటల అవసరాలు, ప్రజల తాగునీటి సమస్యలను పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో నీటి విడుదలకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. రైతులు అనుమతులు లేకుండా కాలువలు తెంచడం, చెరువులకు నీటిని మళ్లించడం చేయరాదని సూచించారు. అవసరమైన చెరువులకు అధికారుల సమన్వయంతో ప్రభుత్వమే నీటిని అందిస్తుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ అధికారులకు సహకరించాలని రైతులు, ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



జామపండు కోసం వెళ్లిన...

ఆరేళ్ల చిన్నారిపై రాతితో దాడి..

ప్రాణాపాయ స్థితిలో అల్ఫియా

పరిగి, నవంబరు11, అమరావతి వెలుగు : జామపండ్లు కోసేందుకు వెళ్లిన ఆరేళ్ల చిన్నారిపై ఓ వృద్ధురాలు రాతితో దాడి చేసిన హృదయవిదారక ఘటన పరిగి మండలం ఊటుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. అల్ఫియా మరో చిన్నారితో కలిసి గ్రామంలోని జామచెట్టు వద్దకు వెళ్లగా, లక్ష్మమ్మ అనే వృద్ధురాలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ చిన్నారి అక్కడి నుంచి పారిపోగా, అల్ఫియాను పట్టుకుని పెద్ద రాయితో తలపై మూడు, నాలుగు సార్లు కొట్టినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న చిన్నారిని వృద్ధురాలు ఇంటి పక్కన మంచం వెనుక ఉంచినట్లు స్థానికులు తెలిపారు. చిన్నారి కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతూ వృద్ధురాలి ఇంటికి వెళ్లగా రక్తపు గాయాలతో పడి ఉన్న అల్ఫియా కనిపించింది. వెంటనే హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యులు రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆక్సిజన్ సహాయంతో చికిత్స అందిస్తున్నట్లు బంధువులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి వృద్ధురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు గల కారణాలపై విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. చిన్నారి పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



స్వాతంత్ర్య ఉద్యమం, విద్యారంగానికి

ఆజాద్ సేవలు చిరస్మరణీయం

: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, నవంబరు 11, అమరావతి వెలుగు : స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు దేశానికి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక విద్యాభివృద్ధికి, ఐఐటీలు, విశ్వవిద్యాలయాల నిధుల సంఘం వంటి విద్యాసంస్థల ఏర్పాటుకు ఆజాద్ బలమైన పునాదులు వేశారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా జాతీయ సమైక్యతను కాంక్షించి, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని విశ్వసించిన దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీసర్వే ఏడీ విజయశాంతి, జిల్లా మైనారిటీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





ఈ నెల 19న ఎంపీపీలు.. 20న జెడ్పీ చైర్మన్ల పరోక్ష ఎన్నికలు

అనంతపురం, అమరావతి వెలుగు : ఆంధ్రప్రదేశ్‌లో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పరోక్ష ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఈ నెల 14వ తేదీలోగా ప్రత్యేక సమావేశాల నోటీసులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న మండల ప్రజా పరిషత్‌ల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు, 20న జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరోక్ష ఎన్నికల రోజున తొలుత మండల పరిషత్‌లలో ఒక్కొక్కరు చొప్పున, జిల్లా పరిషత్‌లో ఇద్దరు చొప్పున కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్నారు. అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలు చేతులెత్తే పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యులైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఓటు వేసే హక్కు ఉండదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు కలెక్టర్ వివరించారు.



Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576